https://teluguislam.net



# శవవస్త్రధారణ

**106వ అంశం :** ఒక వ్యక్తి సజీవంగా నున్నపుడు ఎవరైతే అతని పోషణ బాధ్యత వహిస్తారో మరణం తర్వాత కూడా వారే ఆ మృతుని వస్త్రధారణ బాధ్యత వహించాలి.

**107వ అంశం :** శవ వస్త్రధారణకై పరిశుభ్రమైన మంచి వస్త్రాలుపయోగించాలి.

హజరత్ అబూఖతాదా(రఅ) ఇలా తెలిపారు. సత్య ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. ఎవరైతే తన ముస్లిం సోదరుని బాధ్యత వహిస్తాడో అతను అతని శవ వస్త్రధారణకై మంచి వస్త్రాలనుపయోగించాలి. (దీన్ని ఇబ్నెమాజహ్1202 తిర్మిజి పేర్కొన్నారు.)

**108వ అంశం :** మృతదేహం పురుషునిదైతే మూడు వస్త్రాలుపయోగించాలి.

**109వ అంశం :** శవ వస్త్రధారణకై తెల్లని వస్త్రాలుపయోగించటం మంచిది.

హజరత్ ఆయిషా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) గారి మృతదేహానికి మూడు తెల్లని వస్త్రాలు చుట్టబడినవి. అవి యమన్ దేశంలో సహూల్ ప్రాంతానికి చెందిన దూదితో అల్లబడినవి. కానీ ఆయన శవవస్త్రాల్లో ఆయన ఖమీస్ మరియు తలపాగ లేవు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

**110వ అంశం :** ఎవరైనా అనాధ శవాన్ని శవవస్త్రం కల్పిస్తే వారికి అల్లాహ్ పరిణయం రోజున సుందూస్ వస్త్రాలు తొడిగిస్తాడు.

హజ్రత్ అబూ ఉమామ (రఅ) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త (సఅసం) గారు ఇలా సెలవిచ్చారు. ఎవరైతే మృతున్ని స్నానం చేయించినప్పుడు మృతునిలో ఏదైనా లోపాన్ని చూసి బయటపెట్టకుండా దాచితే అల్లాహ్ కూడా స్నానం చేయించే వ్యక్తి పాపాలను దాస్తాడు. ఇంకా ఎవరైనా ఒక ముస్లిం మృతునికి శవవస్త్రాలను కల్పిస్తాడో అలాంటి వారికి (తీర్పుదినం నాడు) అల్లాహ్ "సుందుస్" వస్త్రాలు ధరింపచేస్తాడు.(తిబ్రాని అల్బానీగారి అస్సహీహా 2353)

**111వ అంశం :** మృతదేహం స్త్రీదైతే ఐదు వస్త్రాలుపయోగించాలి.

హజరత్ హసన్ బస్రీ ఇలా తెలిపారు. స్త్రీ మృతదేహానికి చుట్టే ఐదవ వస్త్రం లోపలి భాగాన (పై వస్త్రాల క్రింద) నడుము నుండి మోకాళ్ళవరకు చుట్టబడుతుంది.( దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**112వ అంశం :** అల్లాహ్ మార్గంలో వీరమరణం పొందిన వారికి స్నానం చేయించనవసరం లేదు, వేరే వస్త్రాలు తొడిగింపనవసరం లేదు. అదే స్థితిలో అవే దుస్తుల్లో వారిని ఖననం చేయాలి.

(1) హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రఅ) గారి ఉల్లేఖనం ప్రకారం "ఉహద్ యుద్ధంలో వీరమరణం పొందినవారికి స్నానం చేయించలేదు. శవవస్త్రాలు కట్టలేదు. రక్తసిక్తమైన వస్త్రాల్లోనే వారిని ఖననం చేయడం జరిగింది. వారి నమాజ్ జనాజా కూడా చేయలేదు." (అబూదావూద్ 2688)

(2) హజ్రత్ అబూహురైరా ؓ ఇలా తెలిపారు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లహు అలైహివసల్లం) ఇలా పలికారు. ఎవరైతే అల్లాహ్ మార్గంలో గాయపడతారో - అల్లాహ్ మార్గంలో గాయపడే

https://teluguislam.net



వారెవరో అల్లాహ్‌కు బాగా తెలుసు. అంతిమ దినాన కూడా వారి గాయాల నుండి రక్తం కారుతుండగా వారు వస్తారు. దాని రంగు రక్తపు రంగువలె, దాని సువాసన కస్తూరి సువాసన వలె ఉంటుంది. (దీన్ని బుఖారి మరియు ముస్లిం పేర్కొన్నారు.)

**113వ అంశం :** శవాలు ఎక్కువగా, వస్త్రాలు తక్కువగా ఉంటే ఒకే వస్త్రాన్ని ఇద్దరు లేదా ఇంకా ఎక్కువమందికిచుట్టవచ్చు. 162 అంశంలో పేర్కొన్న హదీస్ చూడగలరు.

**114వ అంశం :** హజ్ యాత్రికులు చనిపోతే వారు ధరించియున్న ప్రత్యేక (ఇహ్రాం) దుస్తుల్లోనే వారిని ఖననం చేయాలి.

**115వ అంశం :** హజ్ యాత్రికులు మరియు అల్లాహ్ మార్గంలో వీరమరణం పొందినవారు వీరు తప్ప ఇతర మృతులకు స్నానం చేయించి వస్త్రధారణ చేయించిన తర్వాత సువాసన పూయవచ్చు.

హజరత్ ఇబ్నె అబ్బాస్(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా పలికారు. హాజీ ధరించి వుండే రెండు ప్రత్యేక దుస్తుల్లోనే అతనికి స్నానం చేయించండి. అతనికి రేగాకులు నీటితో స్నానం చేయించండి. అతని ప్రత్యేక దుస్తులే అతనికి ధరింపజేసి, అతనికి సువాసన పూయవద్దు. అతని తలపై వస్త్రం కప్పవద్దు. అతను తన హజ్ దుస్తుల్లోనే అంతిమదినాన తిరిగి సజీవుడవుతాడు.(దీన్ని నసాయి,1796 హసన్, బుఖారీ 1265, 1904

**116వ అంశం :** ఏ ప్రవక్తా, వలీ లేదా మహాపురుషుని దుస్తుల శవవస్త్రం చేసి ధరింపజేసిన ఆ వ్యక్తి అల్లాహ్ శిక్షనుండి రక్షింపపడదు.

హజరత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ ఇలా తెలిపారు. అబ్దుల్లాహ్‌గారి తండ్రి అబ్దుల్లాహ్‌బిన్ ఉబై (మునాఫిఖ్) చనిపోయినప్పుడు, అబ్దుల్లాహ్ ప్రవక్తగారి ముందు వచ్చి "మీ ఖమీస్" నాకు ప్రసాదించండి. దీనికి శవవస్త్రం చేసినాతండ్రికి ధరింపజేయుదును మరియు మరణించిన నా తండ్రియెడల 'దుఆ' చేయుము. మరియు అతని నమాజ్ కూడా ఆచరించుము. ప్రవక్తగారు తన ఖమీసు అబ్దుల్లాహ్ గారికిచ్చి ఇలా పలికారు. శవవస్త్రం తయారుచేసి నన్ను చూపెట్టుము. ఇట్లు ప్రవక్తగారు అబ్దుల్లాహ్ గారి తండ్రియొక్క నమాజ్ జనాజా ఆచరించుటకు సిద్ధమైనప్పుడు ఉమర్‌గారు ఇలా ప్రసంగించారు. ఓ ప్రవక్తా! "మునాఫిఖుల" నమాజ్ జనాజ ఆచరించటం అల్లాహ్ నిషేధించినాడు. అప్పుడు ప్రవక్తగారు ఇలా బోధించారు.నాకు రెండు మాటల అధికారం ఒసంగబడినది. నేను వీరికొరకు దుఆ చేయవచ్చును. లేదా చేయకపోవచ్చును. కాబట్టి ప్రవక్తగారు అబ్దుల్లాహ్ బిన్ ఉబైయొక్క నమాజ్ జనాజా ఆచరించెను. అప్పుడు అల్లాహ్ ఇలా ఆదేశించెను. "ఎప్పుడు ఏ మునాఫిఖ్ మరణించినా అతని నమాజ్ జనాజా ఆచరించరాదు. మరియు అతని సమాధి దగ్గర నిలిచి పాపక్షమార్పణ కొరకు దుఆ కూడా చేయరాదు. ఈ ఆదేశము తర్వాత ప్రవక్తగారు మునాఫిఖుల నమాజ్ జానాజా ఆచరించడం మానివేసిరి.( దీన్ని తిర్మిజీ2474 సహీహ్ అని పేర్కొన్నారు.)

**117వ అంశం :** శవవస్త్రాల ఖర్చులు, సమాధి త్రవ్వటానికయ్యే ఖర్చు మృతుని సొమ్ము నుండి చెల్లించవచ్చు. ఆ తర్వాత అతని అప్పుంటే అది తీర్చాలి. తర్వాత మరణశాసనం (వీలునామా) పూర్తిచేయాలి.

https://teluguislam.net



హజరత్ ఇబ్రహీం(రఅ) ఇలా తెలిపారు. మృతుని సొమ్ము నుండి ముందు శవవస్త్రాల ఏర్పాటు చేయాలి తర్వాత అప్పు తీర్చాలి. తర్వాత మరణ శాసనం పూర్తిచేయాలి. సుఫ్యాన్ ఇలా తెలిపారు. సమాధి త్రవ్వే ఖర్చు స్నానం చేయించే ఖర్చు కఫన్ అనగా(శవవస్త్రాల ఖర్చు) ల క్రిందికే వస్తాయి. ( దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

## "శవవస్త్రధారణ" విభాగంలో ప్రవక్తగారి సదాచారాలతో, అయన అనుచరుల సదాచారాలతో సంబంధం లేని కొన్ని తప్పుడు కార్యాలు:

1. శవంపై లేదా శవం నుదుటిపై లేదా శవవస్త్రంపై బిస్మిల్లాహిర్రహ్మాన్ నిర్రహీం కలిమా అహద్‌నామా (క్షమాపణ ప్రార్థన వంటిది.), ఖుర్ ఆన్ వాక్యం లేదా ప్రవక్తగారి పేరు, ఆయన కుటుంబీకుల పేర్లు వ్రాయటం.

2. ఏదైనా వస్త్రం లేదా కాగితంపై "బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం", కలిమా, అహద్‌నామా,'ఖుర్‌ఆన్' వాక్యం, ప్రవక్తగారి పేరు, లేదా ప్రవక్తగారి కుటుంబీకుల పేర్లు వ్రాసి ఆ వస్త్రాన్ని లేదా కాగితాన్ని మృతుని గుండెపై ఉంచటం.

3. శవవస్త్రాన్ని జంజం నీటితో తడపటం.

4. సజ్జనులు వాడిన దుస్తులను ప్రత్యేకించి శవవస్త్రాలుగా వాడటం.

5. పైన పేర్కొన్న పనులు చేస్తే మృతుని శిక్ష తగ్గుతుందని విశ్వసించటం.

6. చిన్నపిల్లలకు శవవస్త్రాలు కాక కొత్త దుస్తులు ధరింపజేసి ఖననం చేయటం.

7. పెళ్ళికొడుకు లేదా పెళ్ళికూతురు చనిపోతే వారికి శవవస్త్రాలు బదులు పెళ్ళి దుస్తులు మరియు పూవుల మాలలు ధరింపజేసి ఖననం చేయటం.